20 JUN 2021

ENADU

## వైద్యుల పోస్టుల భర్తీకి ముఖాముఖి 30న

**యానాం:** యానాం ప్రభుత్వ ఆరోగ్యశాఖలో ఖాళీగా ఉన్న ఐదు ప్రత్యేక వైద్యుల పోస్టులు జనరల్ మెడిసిన్, రేడియాలజీ, చెస్ట్ ఫిజీషియన్, ఆప్తాల్మాలజీ, పిడియాట్రిక్స్, నలుగురు సాధారణ వైద్యులు భర్తీకి ఈ నెల 30న ఆసుపత్రిలో వాక్‌ఇన్ ఇంటర్వ్యూ నిర్వహించనున్నట్లు డీడీ కాశి సత్యనారాయణ తెలిపారు. ఒప్పంద ప్రాతిపదికన నిర్వహించే నియామకాల్లో ప్రత్యేక వైద్యులకు రూ.85 వేలు, సాధారణ వైద్యులకు రూ.50 వేలు నెలసరి వేతనం ఇస్తామని, ఆసక్తిగలవారు హాజరుకావాలని కోరారు.

## యానాంలో 546 మందికి టీకా

**యానాం:** యానాంలో శనివారం 546 మందికి కొవిడ్ నివారణ టీకా వేసినట్లు నోడల్ అధికారి డాక్టర్ తెలిపారు. 149 మంది కరోనా పరీక్ష చేయించుకోగా ఎనిమిది మందికి పాజిటివ్ వచ్చిందని, ప్రస్తుతం 73 క్రియాశీలక కేసులు ఉన్నాయని ఆరోగ్యశాఖ డీడీ సత్యనారాయణ తెలిపారు.

## ఆనందయ్య మందు పంపిణీ

**యానాం:** తూర్పు గోదావరి జిల్లా ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ సహకారంతో ఆనందయ్య ఆయుర్వేద మందును శనివారం యానాం ఫొటో, వీడియోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులకు, వారి కుటుంబాలకు పంపిణీ చేసినట్లు అధ్యక్షుడు అహ్మద్ తెలిపారు.

ANDHRA JYOTHI

20 JUN 2021

## స్పీకర్‌ను సత్కరించిన మల్లాడి

యానాం, జూన్ 19: పుదుచ్చేరి అసెంబ్లీ స్పీకర్‌గా ఆర్.సెల్వంను ఆరోగ్యశాఖ మాజీ మంత్రి మల్లాడి కృష్ణారావు సత్కరించారు. నాలుగు రోజుల క్రితం స్పీకర్‌గా సెల్వం బాధ్యతలు స్వీకరించారు. ఈనేపథ్యంలో శనివారం మల్లాడి స్పీకర్ ఇంటికి వెళ్లి సెల్వంను ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా వివిధ అంశాలపై వారు చర్చించారు.

## మంత్రి పదవులపై బీజేపీలో ముసలం

యానాం, జూన్ 19: పుదుచ్చేరి ప్రభుత్వం పూర్తి స్థాయిలో ఏర్పాటుకాకముందే మంత్రి పదవులపై బీజేపీలో ముసలం చెలరేగింది. పొత్తులో భాగంగా ఎన్ఆర్ కాంగ్రెస్‌కు మూడు, బీజేపీకి రెండు మంత్రి పదవులు దక్కినట్టు సమాచారం. ఇప్పటివరకు బీజేపీలో మంత్రులుగా నమశివాయం, జాన్‌కుమార్‌లు పేర్లు ఖరారు అయినట్టు తెలిసింది. పలు క్రిమినల్ కేసులు(సీబీఐ) పెండింగ్‌లో ఉండటంతో మంత్రి పదవికి జాన్‌కుమార్ దూరం కానున్నారు. ఈయన స్థానంలో ఓస్సుడు నియోజకవర్గానికి చెందిన సాయి జె శర్వనన్ కుమార్‌కు మంత్రి పదవి దక్కనుంది.